జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 8-2-2026 పేజీలు : 08

## చొప్పదండి పురపాలక వార్డులలో ఎమ్మెల్యే సుడిగాలి ప్రచారం



3 లో..




## ఎన్నికలవేళ... సమస్యల సవాళ్లు

- పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పట్టిన "హుజురాబాద్ ప్రజల మేనిఫెస్టో"
- "హామీలు కాదు... పనులే కావాలి" అంటూ ఓటరు గళం

8 లో..

**హుజురాబాద్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికలు వచ్చాయంటే చాలు... హామీల వరద, మాటల మాయ మొదలవుతుంది. కానీ హుజురాబాద్ పట్టణంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా మారింది. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలను ప్రశ్నిస్తూ, పాలకుల వైఫల్యాన్ని ఎండగడుతూ "హుజురాబాద్ ప్రజల మేనిఫెస్టో" పేరుతో ఓ ఓటరు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. పట్టణ అభివృద్ధి పేరుతో అధికారంలో ఉన్న పాలకులు చేసిన నిర్లక్ష్యానికి ఇది అద్దంలా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మున్సిపల్ పాలనలో మార్పు అవసరమని, సమస్యల పరిష్కారం చేయగల వారికే ఓటు వేస్తామంటూ ప్రజలు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

**అభివృద్ధి మాటల్లోనే... సమస్యలు నేలమీదే**

పట్టణంలో అభివృద్ధి జరిగిందని పాలకులు గొప్పలు చెప్పుకుంటున్నా, వాస్తవ పరిస్థితి మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉందని ఈ మేనిఫెస్టో చెబుతోంది. బ్రిడ్జిల నుంచి డ్రైనేజీల వరకు, ఆసుపత్రుల నుంచి చెరువుల వరకు



## అధికారంలో ఉన్నాం.. అభివృద్ధి చేస్తాం

- ఉగాది తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు - మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్

**హుజురాబాద్, ఫిబ్రవరి 07, ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉందని, మున్సిపాలిటీలను అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ లు హామీ ఇచ్చారు. శనివారం పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో కార్నర్ మీటింగ్ లో మంత్రులు పాల్గొన్నారు.

5 లో..

## కరీంనగర్ కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరెయ్యాలి

-కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణను ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు

-ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ అభివృద్ధి ఎలా చేస్తుంది-రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు ప్రజలను కోరారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ వెలిచాల రాజేందర్ రావుతో కలిసి రాంనగర్, టెలిఫోన్ క్వార్టర్స్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..

మిగతా 7లో...

# పారమిత లో అంబరాన్నంటిన “ఎక్సోడస్” వీడ్కోలు సంబరాలు






**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి, ):**
స్థానిక కరీంనగర్ లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమము ‘ఎక్సోడస్’ అనే పేరుతో నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా॥ ప్రసాద్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. గత పదకొండు సంవత్సరాలుగా పారమితలో విద్యనభ్యసించిన విద్యార్థులు, కేవలం మార్కుల కోసమే కాకుండా, నైతిక విలువలు, స్వీయ క్రమశిక్షణ మరియు ఆత్మనియంత్రణ వంటి గొప్ప లక్షణాలను అలవర్చుకున్నారని ఆయన కొనియాడారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విలువలనే ఆయుధాలుగా చేసుకుని సమాజంలో ఒక ప్రత్యేక స్థానాన్ని నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. సుదీర్ఘ కాలం పాటు ఒకే గొడుగు కింద పెరిగిన విద్యార్థులు, తమ పాఠశాల విద్యాభ్యాసాన్ని ముగించుకుని వెళ్తున్న తరుణంలో పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ ఎదుగుదలకు తోడ్పడిన ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ఉపాధ్యాయుల బోధన, వారి మార్గదర్శకత్వం తమ జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతాయని విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాబోయే బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, తమ తల్లిదండ్రులకు మరియు విద్యాసంస్థకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఉపాధ్యాయులు వారికి మార్గదర్శనం చేశారు. ఈ వీడ్కోలు వేడుక కేవలం భావోద్వేగాలతోనే కాకుండా, విద్యార్థుల కేరింతలు, నృత్యాలతో సందడిగా సాగింది. తమ సీనియర్లకు వీడ్కోలు పలుకుతూ తొమ్మిదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా॥ ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, వినోద్ రావు, రాకేష్, అనూకర్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, ప్రిన్సిపల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెర్లుమద్ది గ్రామంలో ఘనంగా శనివారం అంగడి (గ్రామ సంత ) ప్రారంభం

**ముస్తాబాద్, ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి ):**
తెర్లుమద్ది గ్రామంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన అంగడిని ( గ్రామ సంత )గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంగడి ప్రారంభాన్ని విజయవంతం చేశారు. గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అంగడిని ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు సౌకర్యం కలుగుతుందని సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు ప్రసంగించారు.



# మున్సిపల్‌లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే విజయరమణారావు ప్రచారం

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి ) :**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పదో వార్డు అభ్యర్థి అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్‌కు మద్దతుగా ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించిన ఆయన, ఎనిమిదో వార్డు అభ్యర్థి చింతల రాజు, ఆరో వార్డు అభ్యర్థి బాకం సాయికిరణ్ యాదవ్, ఐదో వార్డు అభ్యర్థి గరిగే శోభారాణి శ్రీనివాస్, ఒకటో వార్డు అభ్యర్థి స్వరూప శేఖర్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టడంతో పాటు వివిధ కూడళ్లలో రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధాన రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు వీధుల్లో సిమెంట్ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపడుతున్నామని



చెప్పారు. పట్టణంలోని అన్ని వార్డులకు తాగునీటి సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా నిధులను వేగంగా జమ చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచి పేదలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామని గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే బీఆర్ఎస్, బీజేపీ నాయకులను ప్రజలు తిరస్కరించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా వార్డుల ఇంచార్జులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రెండువాహనాలనుఢీకొట్టినలారీ



**శంకరపట్నం , ఫిబ్రవరి7(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో తాడికల్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు గాయపడ్డారు హుజురాబాద్ నుంచి ఇసుక లోడుతో వెళ్తున్న లారీ కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారిపై తాడికల్ వద్దకు రాగానే ఎదురుగా యూరియా లోడుతో వస్తున్న లారీని ఢీ కొట్టింది అనంతరం దాని వెనుక వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది ప్రయాణికులకు గాయాలయ్యాయి సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘట స్థలానికి చేరుకొని 108 వాహనంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు ఈ సంఘటనలో యూరియా లారీ లోడుతో బోల్తాపడగా ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం అయ్యాయి ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నారు ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నగరంలో త్రీ టౌన్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 07,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేల ప్రజల్లో విశ్వాసం నింపేందుకు పోలీసులు శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కిసాన్ నగర్, సుభాష్ నగర్,శివాజీనగర్,బుట్టిరాజారామ్ కాలనీలలో జరిగింది. మార్చ్ సందర్భంగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జి. తిరుమల్ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి ప్రాంతీయ పరిస్థితులను సమీక్షించారు. అలాగే సాధారణ ప్రజలు,స్థానిక ప్రజాప్రతినిధులకు ఆదర్శ ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి వివరించారు. ఎన్నికల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని శాంతి భద్రతలను కాపాడుకోవాలని ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# రిటైర్డ్ పిజిహెచ్ఎం కన్నుమూత

**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి ):**ఎల్లారెడ్డిపేట కేంద్రంలో



ప్రభుత్వ పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయులుగా 15 సంవత్సరాలు పనిచేసే వీర్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో 2013 మూడు సంవత్సరాలు పనిచేసే వివిధ గ్రామాల విద్యావంతులకు సుపరిచితుడు నేడు హైదరాబాదు లోని హాస్పిటల్లో పరమపదించినట్టు బంధువులు తెలిపారు. రామకృష్ణ ప్రసాద్ విద్యా రంగం కృషి చేశాడని పలువు ఉపాధ్యాయులు ,ప్రజా ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు.

## ఎంపీ లార్డ్స్ నిధుల ద్వారా బోర్ మంజూరు

**కొనరావుపేట: ఫిబ్రవరి.07(ప్రజా జ్యోతి):**కొనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో ఎంపీ లార్డ్స్ నిధుల ద్వారా బోర్ మోటార్ మంజూరు చేశారని కొనరావుపేట బీజేపీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ ధర్మారం సర్పంచ్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్కాపేట గ్రామంలో నీటి సమస్య ఉందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావుకు తెలపడంతో గ్రామంలోని 1 వ వార్డ్ లో బోరు వేసి మోటారు బిగించడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మలకపేట సర్పంచ్ బోయిన దేవరాజ్, బిజెపి మండల కోశాధికారి వెలుపుల తిరుపతి ,సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కలదేవి జలంధర్, మైపాల్ ,హరీష్, నరసింగం, నరేష్, భూమయ్య, శ్రీనివాస్ ,పుట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పరిశీలన

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరపాలక సంస్థ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈ నెల 11న జరగనున్న పోలింగ్‌కు సంబంధించి సిద్ధం చేసిన పోలింగ్ సామాగ్రిని శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేశారు. డివిజన్ల వారిగా పోలింగ్ కోసం సిద్ధం చేసిన సామాగ్రిని పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పోలింగ్ సామాగ్రి సక్రమంగా ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.



## శ్రీ భీమేశ్వర స్వామికి పట్టువస్త్రాల సమర్పణ,బద్దిపోచమ్మ అమ్మవారికి సారె





**వేములవాడ, ఫిబ్రవరి, 7:** ప్రజాజ్యోతి.శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి, దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వరిసేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ భీమేశ్వర స్వామి వారికి పట్టువస్త్రాల సమర్పణ, బద్ది పోచమ్మ అమ్మవారికిసారె సమర్పణ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గతఆరుసంవత్సరాలుగానిరంతరంగా కొనసాగుతూ వస్తుండటం విశేషం. ఆలయ సంప్రదాయాలను,ఆచారాలను కాపాడుతూ సేవా సమితి సభ్యులు ఈపుణ్యకార్యాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయంలో దేవస్థానం కార్యనిర్వాహక అధికారి,ఎల్.రమాదేవి, పాల్గొనిస్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఏ.ఈ.ఓ.లు శ్రావణ్ కుమార్, అశోక్కుమార్,సీనియర్,అసిస్టెంట్లు ఎడ్ల శివ సాయి, పురాణ వంశీమోహన్‌శర్మ,అకౌంట్స్‌విభాగానికిచెందినఆగమరావుతదితరులుపాల్గొన్నారు.ఈకార్యక్రమంలోభక్తులుపెద్దసంఖ్యలోపాల్గొనిస్వామి, అమ్మార్ల ఆశీస్సులు పొందారు.ఆలయ పరిసరాలుభక్తి,ఆధ్యాత్మిక వాతావరణంతోమార్మోగాయి .

## ఘనంగా మాతా రమాబాయి అంబేద్కర్ 1 28వ జయంతి వేడుకలు

**గంభీరావుపేట ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాత రమాబాయి అంబేద్కర్ 128వ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, మాట్లాడుతూ,సామాజిక రాజకీయ సందర్భంలో రమాబాయి పాత్ర అంబేద్కర్ కులవ్యవస్థ, అసమాన తలపై పోరాడుతున్న కాలంలో కుటుంబ జీవితం చాలా కష్టసాధ్యమైనది. నిరంతర ప్రయాణాలు, విదేశీ చదువులు, ఆర్థికఇబ్బందులు ఇవన్నీ రమాబాయి భుజాల మీదే పడ్డాయి. భర్త ఆలోచ నలకు భరోసాగా నిలిచింది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, జిల్లా నాయకుడు జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్కుమార్, మండల నాయకులు వార్డు సభ్యులు ఎగదండి అర్జున్, దోసల శంకర్ గన్నే నాగరాజు తో పాటు తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## చొప్పదండి పురపాలక వార్డులలో ఎమ్మెల్యే సుడిగాలి ప్రచారం

**చొప్పదండి, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో భాగంగా 1,2,5,11,13 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు మద్దతుగా చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం శనివారం సుడిగాలి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటేసి చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. పట్టణంలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తున్నామని ,అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.కార్యక్రమలో మండల కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, వార్డుల ప్రజలుపాల్గొన్నారు.



## కరీంనగర్ రూరల్ పోలీసుల సాంకేతిక నైపుణ్యం ఫలితం

### మూడేళ్ల క్రితం మిస్సింగ్ అయిన వ్యక్తి ఆచూకీ గుర్తింపు

**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 07,ప్రజాజ్యోతి:** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు సంవత్సరాల క్రితం మిస్సింగ్ అయిన వస్తం సురేష్(32) అనే వ్యక్తిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో పోలీసులు గుర్తించారు.అప్పట్లో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,నిరంతరంగా దర్యాప్తు కొనసాగించారు.తాజాగా సాంకేతిక ఆధారాలు,డేటా విశ్లేషణ ద్వారా ఆ వ్యక్తి నేపాల్ దేశంలోని కాఠ్మండు ప్రాంతాలలో నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించి,అతని ఆచూకీని నిర్ధారించారు.అనంతరం



సంబంధిత వ్యక్తిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు శనివారం అప్పగించినట్లు కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కేసు పరిష్కారానికి సహకరించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మిస్సింగ్ కేసులను త్వరితగతిన ఛేదించడంలో కరీంనగర్ రూరల్ పోలీసులు సమర్థంగా పనిచేశారని పేర్కొన్నారు.

## పైపులు దొంగిలించిన నలుగురు రిమాండ్ కు తరలింపు

**-ఎస్సై పి. అనిల్ కుమార్**



**గంభీరావుపేట ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలంముస్తఫానగర్ నగర్ గ్రామ శివారులో గల బట్టల చెరువు లోని కాళేశ్వరం 9 వ ప్యాకేజీ కాల్వపనులకు, సంబంధించిన ఎం ఆర్ కే ఆర్ కంపెనీ యొక్క ఇనుప పైపులను గ్యాస్ కట్టర్ తో కట్ చేసి ముక్కలుగా చేసి కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలానికి చెందిన హమీద్ కి అమ్మిన నలుగురు వ్యక్తులను బాబు ,షేక్ ఇంతియాజ్ , హమీద్ , బండదేవయ్య మరియు ఇతరుల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐపి అనిల్ కుమార్ తెలిపారు. ఇట్టి దొంగలను పట్టుకున్న కానిస్టేబుల్ శ్రీనాథ్,బాల శ్రీనివాస్, మరియు నరేందర్ లను ఎస్సై పి. అనిల్ కుమార్ అభినందించారు.

# ఎన్నికల కోసం బీఆర్ఎస్,బీజేపీ చీకటి ఒప్పందం

**వారి పోరు గెలుపుకై కాదు ఉనికి కోసమే**


**అల్లునూరు ఎన్నికల ప్రచారంలో మంత్రి దుద్దిళ్ల ఘాటు విమర్శ**

**తిమ్మాపూర్ ఫిబ్రవరి 7 ( ప్రజాజ్యోతి ) :-** కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ డివిజన్లతోపాటు మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శనివారం కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్లునూరు గ్రామంలో డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి తరఫున నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో 40-45 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని సర్వేలు చెబుతున్నాయని, దీంతో బీఆర్ఎస్, బీజేపీల ఓటమి ఖాయమని తేలిపోవడంతో ఆ పార్టీలు ఉనికి కోసం తండ్లాడుతున్నాయన్నారు. సైద్ధాంతిక వైరుధ్యాలు కలిగిన ఆ రెండు పార్టీలు ఎన్నికల కోసం రహస్య ఒప్పందం చేసుకున్నాయని శ్రీధర్ బాబు మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీలు దొందు దొందేనని, ఈ పార్టీలను నమ్ముకుంటే నష్టపోవడం తప్పదన్నారు.బీఆర్ఎస్,బీజేపీల వల్ల అభివృద్ధి సాధ్యం కాదని, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారురు.కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు అమలుచేస్తున్నదని మంత్రి చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం చేతకాలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా కొత్తగా పేర్ల నమోదుకు అవకాశం కల్పించిందన్నారు. దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ పేదల కడుపులు నింపుతున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పావలా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయిందని,కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలు వడ్డీలేని రుణాలు అందజేసిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి సొంతింటి కలను సాకారం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం విద్యావంతులైన యువతీయువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం పూర్తిగా వైఫల్యం చెందిందని శ్రీధర్ బాబు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి,ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేసిందన్నారు.ఇప్పటికే గ్రూపు-1,గ్రూపు-2,గ్రూపు-3, గ్రూపు-4 పరీక్షలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు.అలుగునూరు అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలంటే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి అఖండ మెజార్టీతో గెలిపించాలని శ్రీధర్ బాబు ప్రజలను కోరారు. గోపును గెలిపిస్తే అల్లునూరు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని, అల్లునూరు చౌరస్తాను మోడల్ చౌరస్తాగా తీర్చిదిద్దుతామన్నారు.మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే గోపు మల్లారెడ్డిని కార్పొరేటర్ గా గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పోటీ చేస్తున్న గోపు మల్లారెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఆయన కోరారు. మల్లారెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి సంపూర్ణంగా సహకరిస్తానని, నిధుల మంజూరులో అల్లునూరుకు అధిక ప్రాధాన్యం ఇస్తానన్నారు. ఉన్నోడికి, లేనోడికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఓటర్లు విజ్ఞతతో వ్యవహరించి మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు



మల్లేశ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కులాలు, మతాల మధ్య వైషమ్యాలు సృష్టించడం బీజేపీకి పరిపాటిగా మారిందని, ఓట్ల కోసం ఆ పార్టీ పడే పన్నాగాలను ప్రజలు గమనించాలన్నారు.ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన విమర్శించారు. ప్రజలకు సేవ చేయకుండా గత పాలకులు తెలంగాణ సంపదను పూర్తిగా దోచుకున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపీలకు గుణ పాఠం చెప్పాలని, అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలకులు వ్యవస్థలను నిర్వీర్యం చేశాయని, బలోపేతం చేయాల్సిన పాలకులు వాటిని బలహీనపర్చాయన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని,అందులో భాగంగానే పాత బకాయిలను మాఫీ చేయడమే కాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తోందన్నారు.గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు సరికదా, కనీసం రేషన్ కార్డుల్లో అదనపు పేర్ల నమోదుకు అవకాశం కల్పించలేకపోయిందని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తరేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా పేర్ల నమోదుకు వీలుకల్పించిందన్నారు. ఎమ్మెల్యే సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల ఎండీ డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుంచి ఎదిగిన గోపు మల్లారెడ్డికి గ్రామాభివృద్ధి, ప్రజా సేవ చేయాలనే తపన ఎక్కువన్నారు.పట్టుదలతో పనులు సాధించుకోవడంలో మల్లారెడ్డి దిట్ట అని, రాజకీయాలను ఏనాడూ ఆయన తన స్వప్రయోజనాలకు వాడుకోలేదని, మాటకు కట్టుబడి ఉండే మల్లారెడ్డిలాంటి నిస్వార్థపరులు రాజకీయ నేతల్లో అరుదుగా ఉంటారన్నారు. నేల తల్లిని మాత్రమే నమ్ముకున్న గోపు మల్లారెడ్డిని అల్లునూరు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, చిందం కిష్టయ్య, దాసం నాగేందర్, మారం కొమురయ్య, జాప రాఘవ రెడ్డి, జేవీ మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్,ఎం.స్వాతి శ్రీకాంత్ గౌడ్, అట్ల అనిల్ కుమార్ ముదిరాజ్, తొర్తి అరవింద్, సుధగోని లక్ష్మినారాయణ, బత్తని శ్రీనివాస్ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, గసికంటి లక్ష్మారెడ్డి, పోలు రాము,రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, నాంపల్లి తిరుపతి,గొట్టె మధు,పొన్నాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ రాష్ట్ర కమిటీ చైర్మన్ గా కటకం మృత్యుంజయం



**గంభీరావుపేట ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మాజీ శాసనసభ్యులు పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం నుతెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ స్టేట్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ గా నియమించినందుకు టీపీసీసీ అధ్యక్షులు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు, ఏఐసీసీ ఇన్-ఛార్జ్ గౌరవనీయురాలు గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజాపాలనను ప్రతి ఇంటికి చేరవేస్తూ, రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్ లలో పార్టీకి భారీ విజయాన్ని అందించే దిశగా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. అని కటక మృత్యుంజయం తెలిపారు.

# పత్తిపాక గ్రామంలో బంగారం, వెండి దొంగతనం

**నిందితులను త్వరలోనే పట్టుకుంటాం ఎస్సై ప్రవీణ్ కుమార్**

**క్లూస్ టీం పరిశీలన**

**ధర్మారం,ఫిబ్రవరి7(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం పత్తిపాక





గ్రామంలో బంగారం,వెండి ఆభరణాల దొంగతనం చోటుచేసుకుని గ్రామంలో కలకలం రేపింది. సమాచారం అందుకున్న ఎస్సై ప్రవీణ్ కుమార్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.ఆయన ఆదేశాల మేరకు క్లూస్ టీంను రప్పించి,ఇంటి లోపల,తలుపుల వద్ద, తాళాల వద్ద సూక్ష్మంగా పరిశీలనలు చేపట్టారు. ఫింగర్ ప్రింట్స్‌తో పాటు ఇతర కీలక ఆధారాలను క్లూస్ టీం సేకరించింది.దొంగలు తలుపుల తాళాలను పగులగొట్టి లోపలికి చొరబడినట్లు ప్రాథమికంగా గుర్తించారు.గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి సంబంధించిన బంగారు ఆభరణాలు19గ్రాములు, వెండి510 గ్రాముల వస్తువులు ఎత్తుకెళ్లినట్లు మేన్నేని నర్సింగారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని,గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గ్రామస్తుడు పత్తిపాక సింగిల్ విండో మాజీ చైర్మన్ నోముల వెంకటరెడ్డి తెలిపిన వివరాల మేరకు దొంగలు అందాద 3తులాల బంగారు ఆభరణాలు,కిలో వెండి వస్తువులు పైచిలుకు దొంగలు దొంగలించినట్లు ఆరోపణలు చేశారు.

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రాంబాయి 128వ జయంతి వేడుకలు

**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని



రాచర్ల గొల్లపల్లి లో బిఆర్ అంబేద్కర్ సతీమణి రాంబాయి 128వ జయంతి వేడుకలను గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షుడు రచనలకు ప్రత్యక్ష కారణం రాంబాయని భావితరాలకు జాతి పిల్లలకు భవిష్యత్తు కోసం తన పిల్లలను త్యాగం చేసిన త్యాగశీలని తల్లి రాంబాయి అని యూత్ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డమీద సాయి చందు ,ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచి కొండ రమేష్ మరియు వివిధ పార్టీ కార్యకర్తలు స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్ గౌడ్ ,పాశం హరీష్ స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ ముద్ర కోళ్ల సాయి ప్రేమ్, సుధాకర్, తీగల ప్రకాష్, శ్రీనివాస్ ,చంద్రయ్య ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి కొప్పుల

**ధర్మారం,ఫిబ్రవరి7(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం రచ్చపల్లి



గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ సాంబమూర్తి దేవాలయంలో 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే జాతర మహోత్సవానికి హాజరుకావాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.అనంతరం జాతర సంబంధించిన వాల్ పోస్టర్స్ ను మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సాంబమూర్తి దేవాలయం రచ్చపల్లి ఆలయ కమిటీ చైర్మన్ పెర్క రవీందర్ కమిటీ సభ్యులు చింతల తిరుపతి,ఉప సర్పంచ్ భైరి సురేష్,మాజీ ఎంపీటీసీ బెల్లల రోజారాణి - లక్ష్మణ్,వార్డ్ సభ్యులు తాళ్ల రాజయ్య బెల్లాల అనిల్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దోనికేని తిరుపతి గౌడ్,యువజన విభాగం అధ్యక్షులు గుండ రవీందర్, నాయకులు సొల్లు అంజయ్య, పల్లె మల్లేష్ పాల్గొన్నారు.

# పెద్దమ్మ ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు





**కోనరావుపేట: ఫిబ్రవరి.07(ప్రజా జ్యోతి):** కొనరావుపేట మండలం కొండాపూర్ లో ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ ఆలయంలో ఎనిమిది సీసీ కెమెరాలను చందుర్తి సిఐ జి వెంకటేశ్వర్లు,కొనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి, తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో కేసుల దర్యాప్తులో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు ఆలయంలో భక్తుల భద్రతతో పాటు ఆలయ ఆస్తుల రక్షణను దృష్టిలో ఉంచుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ముదిరాజ్ సంఘ సభ్యులను పోలీస్ శాఖ తరఫున అభినందించారు ఇదే స్ఫూర్తితో గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద కెమెరాలు ఏర్పాటు చేస్తే దొంగతనాలు ఇతర నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని సిఐ వెంకటేశ్వర్లు సూచించారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**చొప్పదండి, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై శనివారం చొప్పదండి క్యాంప్ కార్యాలయంలో అనేకమంది కాంగ్రెస్ లో చేరారు. మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు గసికంటి సోనియా కుమార్ (4వ వార్డ్ సభ్యురాలు) , గ్రామశాఖ మహిళ అధ్యక్షురాలు కవిత, 12వ వార్డ్ సభ్యులు అవుల శ్రీనివాస్, మావురాల ఎల్లమ్మ సాంగ్ ఫేమ్ ఉద్యమ కవి గాయకులు గసికంటి కుమార్,నాయకులు డి. రాజయ్య, కె. అనిల్, కె .మహేష్, బి. సురేష్, కె. ప్రభాకర్, కె .లక్ష్మణ్, డి.అంజయ్య, జి.అంజయ్య, డి.శేఖర్, బి.మహేష్, మాణిక్యం, అనిల్ కుమార్, కుమారస్వామితో పాటు దాదాపు 50మంది నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ సముచిత గౌరవం దక్కుతుందని, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, ఉపసర్పంచ్ కళ్ళెం రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఈర్ల స్వామి, వార్డు సభ్యులు ఈర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారంలో ఉన్నాం.. అభివృద్ధి చేస్తాం

**- ఉగాది తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు - మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్**



**హుజూరాబాద్, ఫిబ్రవరి 07, ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉందని, మున్సిపాలిటీలను అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ గౌడ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ లు హామీ ఇచ్చారు. శనివారం పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో కార్నర్ మీటింగ్ లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోపే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్ సౌకర్యాన్ని,గృహలక్ష్మీ పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,కలలు నిజం చేసే ఇందిరమ్మ ఇళ్లు,పేదల సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వంగా పేదలకు ఉచిత సన్న బియ్యాన్ని అందజేశామని ఇలాంటి సంక్షేమ పథకాలతో దేశంలోనే సంక్షేమ పథకాలను అమలులో ఆదర్శంగా నిలిచామని, ఇలాంటి పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు రాష్ట్రం అంతటా అన్ని ఎన్నికల్లో ఆదరిస్తున్నారని అన్నారు. రాబోయే కాలంలో హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే మరిన్ని నిధులు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మిగిలిందల్లా అభ్యర్థుల గెలుపే మిగిలిందని అన్నారు. నియోజకవర్గ ఇంచార్జిగా ప్రణవ్ మంచి పనులు చేస్తున్నాడని, ఇక్కడి ఎమ్మెల్యే చిల్లర వేషాలతో హుజూరాబాద్ అభివృద్ధికి విరోధకుడిగా నిలుస్తున్నాడని అన్నారు. గతంలో ఎంపీ గా ఈ ప్రాంతానికి సేవ చేసిన వ్యక్తిగా ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.రాబోయే 3 ఏళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ నుండి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం మాత రమాబాయి అంబేద్కర్

**రమాబాయి చిత్రపటానికి ఘన నివాళులు**



**ధర్మారం,ఫిబ్రవరి7(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో శనివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి128 వ జయంతిని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వామి మాట్లాడుతూ మాత రమాబాయి 1898 ఫిబ్రవరి 7న మహారాష్ట్రలోని దబోల్ గ్రామంలో జన్మించారని ఆమె తండ్రి బికు ధోత్రే వాల్వంకర్ తల్లి రుక్మిణి చిన్న వయసులోనే మరణించింది అన్నారు.మాత రమాబాయి కి అంబేద్కర్ తో బాల్యంలోనే వివాహం జరిగిందని ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విధేయత గల జీవిత భాగస్వామిగా ఆదర్శప్రాయంగా జీవించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఎంత ఎత్తుకు ఎదిగిన తన ఉన్నతిలో భాగం కాలేకపోయినదని చివరకు కష్టాల కడలిలో సాధారణ జీవితాన్ని గడిపి భర్త ఉన్నత విద్యకు ఆసరాగా నిలిచిన ఆ మహనీయురాలి జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు దాగేటి కొమురయ్య,ఏఎంసీ డైరెక్టర్ కంపల్లి రాజేశం,అంబేద్కర్ అవార్డు గ్రహీత దేవి రాజలింగం,నాయకులు బొల్లి నందయ్య,మద్దునాల రాజమల్లు,సుంచు మల్లేశం, జేరిపోతుల నరసయ్య, పాలకుర్తి లక్ష్మణ్ గౌడ్,బత్తిని సాగర్,ఐలేని శ్యామ్, మండిగం గోపీచంద్,బోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రాచర్ల బొప్పాపూర్ నుంచి వేములవాడ వరకు మహా పాదయాత్ర

**35 కిలోమీటర్లు నడిచిన శివ భక్తులు**

**పాదయాత్ర నిర్వహించిన సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి**



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 7( ప్రజాజ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని శ్రీ శివ కేశవ ఆలయం నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధానంలోనికి భీమన్న ఆలయం వరకు శనివారం ఉదయం 6 గంటల నుంచి భక్తిశ్రద్ధలతో శివ భక్తులు మహాపాదయాత్రను నిర్వహించారు. బొప్పాపూర్ లోని శివకేశవాలయం భక్తమండలి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఒక్కరోజు పాదయాత్ర దాదాపు 35 కిలోమీటర్ల మేరకు కొనసాగింది. బొప్పాపూర్ గ్రామంలో నుంచి ప్రారంభమైన పాదయాత్ర గొల్లపెల్లి, ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్ ,పెద్దూరు, సిరిసిల్ల ,అగ్రహారం ,గుండా వేములవాడకు చేరుకుంది. ఈ మహా పాదయాత్రలో చిన్న పిల్లలనుంచి పెద్దలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో దాదాపు 160 మంది భక్తులు పాల్గొన్నట్లు. శివనామస్మరణతో అడుగులు వేశారు. మహా పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు. దాతలు, మధ్యాహ్న భోజనము, అల్పాహారము వగల శ్రీనివాస్ ,వంగల వసంతం ,బాపురెడ్డి పండ్ల పంపిణీచేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచి ఇల్లెందుల గీతాంజలి చెస్ డైరెక్టర్ కృష్ణ హరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు వంగల వసంతం, ధర్మయ్య తదితరాలు రెడ్డి సంఘం, శివభక్త సంఘం సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ పాదయాత్రతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ గ్రామీణ ప్రాంతాల్లో సామూహిక భక్తి కార్యక్రమంగా అభివర్ణించారు .

# అంతర్జాతీయ తపాలా లేఖ రచనా పోటీలకు ఆహ్వానం



**జమ్మికుంట, ఫిబ్రవరి07( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 9 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు అంతర్జాతీయ తపాలా లేఖ రచనా పోటీలను నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట పోస్ట్‌మాస్టర్ ఉకంటి మహేందర్ తెలిపారు.. "సాంకేతిక ప్రపంచంలో మానవ సంబంధాలు ఎందుకు?" అనే అంశాన్ని ఎంపిక చేశారు. ఈ అంశంపై స్నేహితుడికి లేఖ రాయాల్సి ఉంటుంది. పోటీలు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో నిర్వహించబడతాయని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.25,000/-, రూ.10,000/-, రూ.5,000/-, జాతీయ స్థాయిలో విజేతలకు రూ.50,000/-, రూ.25,000/-, రూ.10,000/- నగదు బహుమతులు అందజేస్తారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఎంపికైన వారికి పతకాలు, సర్టిఫికెట్‌తో పాటు స్విట్జర్లాండ్‌లోని బెర్న్ నగరంలో ఉన్న యూపీయూ ప్రధాన కార్యాలయానికి వెళ్లే అవకాశం కల్పిస్తారని పేర్కొన్నారు.. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ విద్యాసంస్థ ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల చివరి తేది మార్చి10 కాగా పరీక్ష తేది20మార్చి నిర్వహిస్తారని వెల్లడించారు. పూర్తి వివరాలకు సమీప తపాలా కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు బంద్




**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 07,ప్రజాజ్యోతి:** ఈ నెల11న మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ఆయా మున్సిపాలిటీ ప్రాంతాలలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని ఎక్సైజ్ పోలీసులు శనివారం ఆదేశాలు జారీ చేశారు.ఈ నెల11న జరిగే ఎన్నికలకు ఫిబ్రవరి 9 వ తేదీన సాయంత్రం 5:00 గంటల నుండి ఫిబ్రవరి 11 న ఎన్నికలు ముగిసే వరకు మద్యం విక్రయాలను నిలిపివేయాలని,అదేవిదంగా 13 న జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్,హుజురాబాద్ మున్సిపాలిటీ,జమ్మికుంట మున్సిపాలిటీ, చొప్పదండి మున్సిపాలిటీ పైన తెలిపిన మున్సిపల్ ఏరియాలలో ఉన్న మద్యం రిటైల్ దుకాణాలు,బార్ అండ్ రెస్టారెంట్లు,కల్లు దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు.

# కౌన్సిలర్ గా కల్వన రమేష్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**అభివృద్ధి నన్ను అడగండి-ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి 8వ వార్డు కౌన్సిలర్ గా కల్వన రమేష్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధి ఏంటో నన్ను అడగాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ప్రజలకు శనివారం రోజునసూచించారు. పెద్దపల్లి పట్టణంలో ఆయన గెలుపు కొరకు రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ జెడ్పీటిసి లంక సదయ్య. కాల్వ శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా జన వీణ సదయ్య.సర్పంచ్ మేకల జనార్దన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా అక్షర పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**ఎండపల్లి,ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి) :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి లో అక్షర ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాలకరెస్పాండెంట్ఆశిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథుల సమక్షంలో ముందుగాజ్యోతిప్రజ్వలనతోకార్యక్రమాన్నిప్రారంభించి,విద్యార్థిని, విద్యార్థులు విధ సాంస్కృతిక కళా ప్రదర్శనలు నిర్వహించారు.20 వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, గ్రామ సర్పంచ్ సంగ రమేష్, ఉపసర్పంచ్ మెరుగు జానీ , ఎన్నారై దేవేందర్ రెడ్డి ,వన్నెల అంజనారెడ్డి,పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు ఇతర అన్ని రంగాల్లో తీర్చిదిద్ది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకుఅక్షరపాఠశాల నిర్వాహకులకృషి అభినందనీయమని




అన్నారు. అలాగే విద్యార్థుల చదువు సృజనాత్మకత,ఆవిష్కరణ ల ద్వారా మాత్రమే విద్యార్థుల భవిష్యత్తు బంగారమయమవుతుందని చరవాణిని అవసరమున్న మేరకే వినియోగించుకోవాలని, దానికి బానిసగా మారొద్దని, తెలిపారు,అనంతరం పాఠశాలలో ఉన్నతమైన ఉద్యోగంలో చేరి స్థిరపడిన పలువురు పూర్వ విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమెంటో ప్రధానం చేశారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మగ వ్యక్తి శవం

**వేములవాడ, ఫిబ్రవరి, 7: ప్రజాజ్యోతి:**వేములవాడ రూరల్ మండలం



మర్రిపల్లి గ్రామ బస్టాండ్ వద్ద 50-55 సంవత్సరాల వయసు కలిగిన ఒక మగ వ్యక్తి చనిపోయి వున్నాడు.ఇట్టి వ్యక్తి గత 3 రోజుల నుండి మర్రిపల్లి బస్టాండ్ వద్ద వుంటూ చెత్త కాగితాలు ఎరుకుంటూ, మేడలో రుద్రాక్ష, ఇతర మాలలు ధరించి, మతిస్థిమితం సరిగా లేకుండా ఉంటున్నాడు ఈ రోజు ఉదయం 11:30 గంటల సమయం లో బస్టాండ్ ముందు మూర్ఛ వచ్చి పడి వెంటనే చనిపోయాడు అని స్థానికులు తెలిపారు.ఈ వ్యక్తి శవం వేములవాడ ఏరియా ఆసుపత్రి నందు భద్రపరచటం జరిగింది మీరు లేదా మీ పరిచయ వ్యక్తులు గుర్తిస్తే వేములవాడ రూరల్ పోలీస్ వారికి సమాచారం అందించగలరు.చ8712656417

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి



**వేములవాడ, ఫిబ్రవరి, 7: ప్రజాజ్యోతి.** వేములవాడ నియోజకవర్గం లోని చందుర్థిమండలం,సనుగుల ప్రాథమిక పాఠశాల లో ఇటీవల పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలోగెలుపొందినవిద్యార్థులకుఆదర్శయూత్,దాతలసహకారంతో వారి ఆద్వర్యంలో పిల్లలకు బహుమతులు అందించారు.. ఇందులో సనుగులగ్రామసర్పంచ్బొడిగె.లావణ్యఅనిల్,గౌడ్,గెలుపొందినవిద్యార్థులకుబహుమతులుఅందించారు.ఈసందర్భంగాప్రధానోపాధ్యాయులుముఖేష్.కటుకూరి,మాట్లాడుతూ ఆటలు శారీరక ధారుడ్యాన్ని మానసికఉల్లాసాన్ని,క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించేలా ఉండాలని, గెలుపు ఓటములనుసమానంగాతీసుకునేలా బహుమతులు పొందటం కోసమే ఆటలు ఆడటం కాకుండా స్నేహ భావాన్నిజాతీయసమైక్యత భావాన్ని పొందేలా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శెనిగరపు స్వామి ఆదర్శ యూత్ ప్రెసిడెంట్ యాస సుదర్శన్ ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు.శ్రీనివాస్,నాతరి.నాగమణి, చింతల హరిష్మ, ఎగోళం మాదవి,యాస.నవ్యలుపాల్గొన్నారు.

# రోడ్డు ప్రక్కన ప్రమాదకరంగా బావి

**కొడిమ్యాల,ఫిబ్రవరి 07,(ప్రజాజ్యోతి):** మండలం కొడిమ్యాల-నాచుపల్లి రహదారి పక్కనే బ్రిడ్జికి కొంత దూరంలో రోడ్డుకు ఆనుకోని ఉన్న వ్యవసాయ బావి ప్రమాదకరంగా ఉంది.ఆ బావిలో నీళ్లు ఉండడం, బావికి రక్షణ గోడ లేకపోవడంతో వాహనదారులు, పాదచారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదం ఎక్కువగా ఉంటుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే బావి చుట్టూ రక్షణ గోడ నిర్మించాలని అధికారులను కోరుతున్నారు.



# సిరికొండలో మహిళా సాధికారతపై అవగాహన సదస్సు



**బుగ్గారం,ఫిబ్రవరి 07(ప్రజాజ్యోతి):** జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం నిర్వహిస్తున్న బాల వివాహ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బుగ్గారం మండలం సిరికొండ గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా బాల్య వివాహాల నివారణ, లింగ సమానత్వం, లింగ వివక్షత, మగ పిల్లలకు కూడా లింగ సమానత్వం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కార చట్టం--2013, మానసిక ఆరోగ్యం, చదువుల్లో అధిక ఒత్తిడిని ఎలా అధిగమించాలనే అంశాలపై వివరించారు.భేటీ బచావో--భేటీ పడావో కార్యక్రమ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతి బాలిక చదువుకోవాల్సిన అవసరం ఉందని, విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. ఆడపిల్లలకు ఉన్నత విద్య అందించడం వల్ల కలిగే ప్రయోజనాలు, బాలికలపై వివక్షత నివారణ, మహిళల హక్కులు, రక్షణ చట్టాలు, స్వయం ఆధారంగా ఎదగాల్సిన మార్గాలపై అవగాహన కల్పించారు.పోక్సో చట్టం, చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలు, సఖి కేంద్రం అందించే సేవలు, సైబర్ నేరాలు వాటి నుంచి రక్షణ పొందే మార్గాలను వివరించారు. ఈ సందర్భంగా సఖి మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 నంబర్లను తెలియజేశారు. షీ టీమ్ సేవలు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంచిత ధర్మరాజు, ఉప సర్పంచ్ గజ్జెల విజయ్, పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మి, వార్డు సభ్యులు, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం, జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి, సఖి బృందం సభ్యులు లావణ్య, అనురాధ, చైల్డ్‌లైన్ టీం రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయం లో ఆర్థిక సాయం చేసిన శ్రీపతి శ్రీనివాస్



**మేడిపల్లి: ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** మండలంలోని కట్లకుంటశ్రీపతి శ్రీనివాస్ ఒక పేరు కాదు, ఒక భరోసా శ్రీరాముల రాజశేఖర్ అనారోగ్య పరిస్థితుల్లో ఆర్థికంగా కష్టాల్లో ఉన్నారని తెలిసిన వెంటనే సలహాలు మాటలతో పరిమితం కాదని,స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించి, కూర్చొని మాట్లాడి, ధైర్యం చెప్పితన వంతుగా ?25,000 రూపాయలను అందించి అండగా నిలిచారు.ఆ 25వేల రూపాయలు కేవలం డబ్బు కాదు.ఒక కుటుంబానికి ఊరట.ఒక మనసుకు ధైర్యం.అలాగేతండ్రి జ్ఞాపకార్థం తాను చనిపోయిన కుటుంబానికి చెల్లించే 5000రూపాయల ఆర్థిక సాయం లొ భాగంగా రెండు కుటుంబాలకు 10000 రూపాయలు శనివారం అందజేశారు.మీరు ఒంటరిగా లేరు అనే నమ్మకం.ఫోటోల కోసం కాదుమనసు కోసం చేసిన సహాయం.ఇదే జీవితం.అవసరమైనప్పుడు ముందుకు రావడం.మనిషి గొప్పతనంబాధలో ఉన్నవారికి భరోసా కట్లకుంట అంటే ఒక గ్రామం కాదు ఒక కుటుంబం.మన కుటుంబంలో ఎవరికైనా సమస్య వస్తే స్పందించడం మాత్రమే మనకు తెలుసు.శ్రీపతి శ్రీనివాస్ మంచి మనసుకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

# కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయ్యాలి

**-కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణను ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు**

**-ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ అభివృద్ధి ఎలా చేస్తుంది-రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు**





**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు ప్రజలను కోరారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ వెలిచాల రాజేందర్ రావుతో కలిసి రాంనగర్, టెలిఫోన్ క్వార్టర్స్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని ఆరోపించారు. సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు బంగారం, వెండి అందుబాటులో లేకుండా చేసినది కేంద్ర ప్రభుత్వం కాదా అంటూ బండి సంజయ్‌ను ప్రశ్నించారు. బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటడానికి కారణం ఎవరో ప్రజలకు చెప్పాలన్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు గత రెండేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందో వివరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాలను కూడా చేయలేక పక్కదారి పట్టించడం సరికాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని,ప్రజలకుఅవసరమైనపనులన్నీచేస్తుందన్నారు.ప్రతిపక్షంల ో ఉన్న బీఆర్ఎస్ అభివృద్ధి ఎలా చేస్తుందని ప్రశ్నించిన శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీగా అన్ని వర్గాలను గౌరవిస్తుందని తెలిపారు. హిందూ పండుగలైన బోనాలు, బతుకమ్మతో పాటు సమ్మక్క-సారలమ్మ జాతరలో ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను ప్రజలే చూశారన్నారు. దేవాలయాల సమస్యలు, సిబ్బంది సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరిస్తోందని చెప్పారు.ప్రజలకు పనులు చేసేది ప్రజా ప్రభుత్వమేప్రజలకు నిజంగా పనులు చేసేది ప్రజా ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలతో ప్రజలకు ఏ పని కాదని, కార్పొరేషన్ ఎన్నికల్లో ఆ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు,పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రజల పాల్గొనడంఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు, ఆయా డివిజన్ల ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్య లక్ష్మి పోషకాహారాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి

**-ఐసీడీఎస్ సూపర్వైజర్ హైమదీ బేగం**



**కథలాపూర్, ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి):** ఆరోగ్య లక్ష్మి పోషకాహారాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ హైమదీ బేగం కోరారు. మండలంలోని సిరికొండ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ సద్మర్భంగా సూపర్వైజర్ హైమదిబేగం మాట్లాడుతూ ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందే పోషకాహారం, వైద్య సేవల ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణీ మహిళలు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే తల్లి, శిశు ఆరోగ్యం మెరుగుపడేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు సర్పంచ్ మూదాం రవి , ఉప సర్పంచ్ చిత్కారి మల్లయ్య , రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి జాజాల కిషన్, వార్డు సభ్యులు మమత, వసంత, లహరి, పలువురు గర్భిణీ మహిళలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్వాడి టీచర్లు ప్రతిభ, సునంద, సోమలత, సువర్ణ, ఆయా లక్ష్మి తదితరులు సిబ్బంది పాలొగొన్నారు.

# సూరంపేట-గంగారాం తండా రహదారిపై చెట్ల తొలగింపు

**- ఏళ్ల సమస్యకు పరిష్కారం-గ్రామస్తుల్లో హర్షం**



**కొడిమ్యాల,ఫిబ్రవరి 07,(ప్రజాజ్యోతి):** మండలం సూరంపేట నుండి గంగారం తండాకు వెళ్లే రహదారిపై రోడ్డుకు ఇరువైపుల అనుకోని ఉన్న చెట్లను తొలగించారు.రహదారి కనిపించకుండా చెట్లు పెరిగిపోవడంతో వాహనదారులు,స్థానిక ప్రజలు ఎన్నో ఏళు గా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇరు గ్రామాల సర్పంచులు గుగులోత్ వినోద్ నాయక్,అక్కెనపల్లి గంగవ్వ స్థానిక ప్రజలు,విద్యుత్ శాఖ సహకారంతో రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగించి ఏళ్ల సమస్యను పరిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సూరంపేట ఉపసర్పంచ్ మామిడాల తిరుమల్,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,లాల్ సింగ్,తిరుపతి,మల్లేష్,రాజ్య తేజావత్ రాజు,రాజేశం,భూక్య రాజు, రాజ్య,రమేష్, లాడియా,జితేందర్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దుల గోపాల్ రెడ్డి నీ కలిసిన గ్రామ సర్పంచ్,యాదవ సంఘం సభ్యులు

**మల్లన్న జాతర మహోత్సవానికి రావలసిందిగా ఆహ్వానం**



**ఎండపల్లి, ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి :** మండలంలోని మారేడుపల్లిలో జరిగే మల్లన్న జాతర మహోత్సవానికి రావలసిందిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డిని శనివారం రోజున మారేడుపల్లి గ్రామ సర్పంచ్ బాలసాని శారద మల్లేశం,యాదవ సంఘం సభ్యులు కలిసి త్వరలో జరిగే మల్లన్న జాతర మహోత్సవానికి రావలసిందిగా ఆహ్వాన పత్రిక అందించారు,

# ఎన్నికలవేళ... సమస్యల సవాళ్లు

**- పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పట్టిన "హుజురాబాద్ ప్రజల మేనిఫెస్టో"**

**- "హామీలు కాదు... పనులే కావాలి" అంటూ ఓటరు గళం**




**హుజురాబాద్, ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికలు వచ్చాయంటే చాలు... హామీల వరద, మాటల మాయ మొదలవుతుంది. కానీ హుజురాబాద్ పట్టణంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా మారింది. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలను ప్రశ్నిస్తూ, పాలకుల వైఫల్యాన్ని ఎండగడుతూ "హుజురాబాద్ ప్రజల మేనిఫెస్టో" పేరుతో ఓ ఓటరు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. పట్టణ అభివృద్ధి పేరుతో అధికారంలో ఉన్న పాలకులు చేసిన నిర్లక్ష్యానికి ఇది అద్దంలా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మున్సిపల్ పాలనలో మార్పు అవసరమని, సమస్యల పరిష్కారం చేయగల వారికే ఓటు వేస్తామంటూ ప్రజలు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

**అభివృద్ధి మాటల్లోనే... సమస్యలు నేలమీదే**

పట్టణంలో అభివృద్ధి జరిగిందని పాలకులు గొప్పలు చెప్పుకుంటున్నా, వాస్తవ పరిస్థితి మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉందని ఈ మేనిఫెస్టో చెబుతోంది. బ్రిడ్జిల నుంచి డ్రైనేజీల వరకు, ఆసుపత్రుల నుంచి చెరువుల వరకు ప్రతీ అంశం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని ఓటరు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**హుజురాబాద్ ప్రజల మేనిఫెస్టో-పాలకుల వైఫల్యాల జాబితా**

ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒకచోట చేర్చి, రాబోయే మున్సిపల్ పాలకవర్గానికి ప్రజలు విధిస్తున్న డిమాండ్లు ఇవి---

1. చిలుక వాగుపై హై లెవెల్ బ్రిడ్జి లేక వర్షాకాలంలో నాలుగు గ్రామాలు, 05వ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం లేదు
2. విలీన గ్రామాలు, పట్టణ శివారు ప్రాంతాల్లో ఇప్పటికీ సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిలైట్లు లేని పరిస్థితి అభివృద్ధి వైఫల్యానికి నిదర్శనం కాదా?
3. కోతులు, వీధి కుక్కల బెడదతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నా చర్యలు శూన్యం.
4. క్రీడాకారులకు మినీ స్టేడియం అన్నది హామీలకే పరిమితమైంది.
5. గ్రంథాలయానికి సొంత భవనం లేక డిజిటల్ యుగంలోనూ వెనుకబాటు కొనసాగుతోంది.
6. జన సాంద్రత గల ప్రాంతాల్లో ప్రజా టాయిలెట్ల లేమి పారిశుధ్యంపై పాలకుల నిర్లక్ష్యాన్ని చూపుతోంది.
7. ఏరియా దవాఖానాలో స్కానింగ్ సేవలు లేక పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్నారు.
8. పూలే--అంబేడ్కర్ భవన నిర్మాణం ఏళ్లుగా పూర్తి కాకపోవడం వివక్షకు ఉదాహరణగా మారింది.
9. డంపింగ్ యార్డు జనావాసాల మధ్యే ఉండటం ప్రజారోగ్యానికి ముప్పుగా మారింది.
10. మోడల్ చెరువు అభివృద్ధి మాటలకే పరిమితం... విహారయాత్ర ప్రదేశంగా మార్చడంలో పాలకులు విఫలం.
11. అంబేడ్కర్ విగ్రహం వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లేక ప్రమాదాలు జరుగుతున్నా స్పందన లేదు.
12. బతుకమ్మ సవుళ్ల కాలువలో మురుగునీరు కలవడం పర్యావరణ నిర్లక్ష్యానికి నిదర్శనం.
13. ఎస్సారెస్పీ వంతెనలపై శిథిలమైన రైలింగ్‌లు ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నాయి.
14. భారీ వర్షాలకే శివారు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నా శాశ్వత పరిష్కారం లేదు.

**"ఈసారి మాటలు కాదు... పని కావాలి"**

ఈ మేనిఫెస్టో చివర్లో ఓటరు చేసిన వ్యాఖ్య ప్రస్తుతం ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కిస్తోంది.

"ఇవి మా సమస్యలు... ఇవి పరిష్కరించగలిగిన వారికే మా ఓటు. హామీలు చెప్పేవాళ్లు కాదు, పని చేసే వారే కావాలి" అంటూ అభ్యర్థులకు ప్రజలు స్పష్టమైన అల్టిమేటం ఇస్తున్నారు.


### సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



**పసుల స్వామి, సామాజిక కార్యకర్త**

హుజురాబాద్ లో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి రాబోయే మున్సిపల్ పాలకవర్గం పాటుపడాలి. వర్షాకాలంలో పట్టణ ప్రజలు వరద నీరు తో కొన్ని కాలనీలు జలమయం అవుతున్నాయి. అధికారులు, పాలకులు సమన్వయంతో పనిచేసి పట్టణాన్ని అభివృద్ధి చేయాలి.

### పనిచేసే వారికే ఓటు వేద్దాం



**నలుబాల వేణుగోపాల్, సామాజిక కార్యకర్త**

మాటలు చెప్పే నాయకులకు కాదు, పనిచేసే నాయకులనే ఎన్నుకుందాం. మద్యం, డబ్బుకు అమ్ముకోకుండా పనిచేసేవారిని ఎన్నుకొని హుజురాబాద్ పట్టణ సమస్యలను పరిష్కరించుకుందాం. పట్టణంలోని ప్రతివాడులో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించుకునేందుకు ఓటు అనే ఆయుధాన్ని వాడుకుందాం.

## రాష్ట్ర స్థాయిలో ఆదర్శ పాఠశాల విద్యార్థిని ప్రతిభ




**కొడిమ్యాల,ఫిబ్రవరి 07,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థి అడెల్లి అమూల్య 'టెడ్ ఎడ్యుకాస్ట్' ఉపన్యాస పోటీలో జూనియర్ విభాగంలో ప్రతిభ చూపింది.ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో టైమ్ వినియోగం అంశంపై మాట్లాడి రాష్ట్ర స్థాయిలో ప్రశంస పత్రం అందుకుంది.ఈ సందర్భంగా అమూల్య,గైడ్ టీచర్ రమణను,ప్రిన్సిపాల్ లావణ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## భార్య హత్య కేసులో భర్త అరెస్ట్





**జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆదరవేని మల్లయ్యను భార్య హత్య కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. మల్లయ్యకు ఉప్పరిపేటకు చెందిన సత్తవ్వతో సుమారు 25 సంవత్సరాల క్రితం వివాహం కాగా, వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.పోలీసుల వివరాల ప్రకారం, మల్లయ్య కొంతకాలంగా మద్యానికి బానిసై పని చేయకుండా ఉండటంతో పాటు భార్యను వేధించేవాడని తెలిపారు. ఈ కారణంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని, గతంలో పెద్దల సమక్షంలో పంచాయితీలు కూడా జరిగినట్లు చెప్పారు. ఈ వ్యవహారంలో మల్లయ్యపై గతంలో పోలీస్ కేసు కూడా నమోదైనట్లు తెలిపారు.ఇటీవల పిల్లలు ఇంట్లో లేని సమయంలో భార్యతో కలిసి ఒంటరిగా ఉన్న మల్లయ్య, పాత విభేదాల నేపథ్యంలో ఆమెను హత్య చేసి పరారయ్యాడని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, లక్ష్మీపూర్ గ్రామ శివారులో నిందితుడిని అరెస్ట్ చేశారు.నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు వెల్లడించారు. కేసుపై మరింత విచారణ కొనసాగుతోందని తెలిపారు.

## జిల్లాల కుదింపుపై సీఎం స్పష్టత ఇవ్వాలి

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి07:** జిల్లాల కుదింపు అంశంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఉమ్మడి జిల్లా గండ్ర యువసేన అధ్యక్షులు, గణపురం పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.భూపాలపల్లి పర్యటన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జయశంకర్ సార్ పేరుతో ఏర్పాటైన భూపాలపల్లి జిల్లా భవితవ్యంపై క్లారిటీ ఇవ్వాలని, లేకపోతే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు అధికారంలోకి వచ్చి 26 నెలలు గడిచినా హామీలు అమలుకాలేదని, రైతులకు రైతుబంధు, బోనస్ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.